కొలువుదీరిన కొత్త కమిటీ

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, ఏప్రిల్ 11 : నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలుపొందిన నూతన కార్యవర్గం శుక్రవారం కొలువుదీరింది. కొత్తగా ఎన్నికైన సభ్యులకు బాధ్యతల్ని అప్పగించారు. అధ్యక్షుడుగా రవికిశోర్, ప్రధాన కార్యదర్శిగా ఎన్వీ రమణగౌడ్, సంయుక్త కార్యదర్శిగా గోపి, ఉపాధ్యక్షులు చంద్రమోహన్, రవిందర్, కోశాధికారిగా రవిందర్ నాయక్, లైబ్రరీ సెక్రెటరీగా స్రవంతి, లేడీ రిప్రజెంటేటివ్‌గా పద్మావతి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు శ్రీలత, లోకేశ్, పవార్, మోహన్, భీమ్‌సింగ్, అక్షయ్‌సింగ్, ఆశా, వెంకటేశ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ బార్ హాలులో మాజీ అధ్యక్షుడు రాజ్యవర్ధన్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనాథ్ సమక్షంలో నూతన సభ్యులను సత్కరించి స్వీట్లను తినిపించారు.

బార్ అభివృద్ధికి కృషి చేస్తాం...

బార్ అసోసియేషన్ అభివృద్ధికి కృషిచేస్తామని అధ్యక్ష, కార్యదర్శులు హామీ ఇచ్చారు. తమను గెలిపించిన న్యాయవాద మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఏడాదికాలం పాటు న్యాయవాదులకు సభ్యులందరం బాధ్యతాయుతంగా అండగా ఉంటామని తెలిపారు.

హనుమాన్ ర్యాలీని సంయమనంతో నిర్వహించుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న గోల్కొండ ఏసీపీ సయ్యద్

మెహిదీపట్నం, ఏప్రిల్ 11: ప్రజలు శనివారం నిర్వహించే హనుమాన్ జన్మోత్సవ ర్యాలీని సంయమనంతో నిర్వహించుకోవాలని గోల్కొండ పోలీస్ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ అన్నారు. కుంకుంట పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన మైత్రి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మతసామరస్యానికి గోల్కొండ ప్రత్యేకంగా నిలుస్తున్నారు. ఈ సమావేశంలో ఇన్స్పెక్టర్ సైదులు, అదనపు సీఐ రాజేంద్రప్రసాద్, మైత్రి పీస్ మిటీ సభ్యులు పాల్గొన్నారు

వరద నీరు పోయేలా చర్యలు తీసుకోవాలి

వరదనీరు సక్రమంగా పోయేలా అధికారులు నాలా పూడికతీత పనులను పూర్తి చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ అన్నారు. శుక్రవారం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఎమ్మెల్యే నానాల్ నగర్, టోలిచౌకి, హకీంపేట్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా హకీంపేటలో డ్రైనేజీ పైప్‌లైన్‌ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నానాల్ నగర్ కార్పొరేటర్ నసీరుద్దీన్, డీఈ ఈ రామకృష్ణ, ఏఈ ఉదయ్ ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు. – మెహిదీపట్నం, ఏప్రిల్ 11

ఆదర్శప్రాయుడు జ్యోతిరావుపూలే

అంబర్‌పేటలో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో స్ఫూర్తిదాతలకు నీరాజనం శీర్షికన శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో వర్సిటీ వీసీ ఆచార్య వెల్దండ నిత్యానందరావు, రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు, చరిత్ర, సంస్కృతి శాఖ అధ్యాపకులు డాక్టర్ ఎం.ఎ. శ్రీనివాస్, బీసీ సెల్ డైరక్టర్ డాక్టర్ రత్నశ్రీ, ఎస్సీ, ఎస్టీ సెల్ డైరక్టర్ విజయ్ పాత్‌లు పాల్గొని పూలే దంపతుల విగ్రహాలకు నివాళులర్పించగా విద్యార్థులు పూలే జీవిత పోరాటంపై నాటకాన్ని ప్రదర్శించి ప్రేక్షకులను ఆలోచింపజేశారు.

పూలేకు కార్వాన్ యాదవ సంఘం నివాళులు..

పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సింగరేణి సంస్థ ఎండీ ఎన్. బలరామ్

గోల్నాక, ఏప్రిల్ 11: మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శుక్రవారం జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా అంబర్‌పేట అలీ కేఫ్ చౌరస్తా వద్ద గల పూలే విగ్రహానికి కార్పొరేటర్ విజయ్ య్‌కుమార్‌గౌడ్, అంబర్ పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్, బీఆర్ఎస్ సీనియర్ నేత లవంగు ఆంజనేయులు తదితరులతో కలసి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో కుల, వర్ణ వివక్షతల నిర్మూలనకు చదువు ఒక్కటే మార్గమని గుర్తించి, ఆ దిశగా కృషి చేసిన మహనీయుడు పూలే అని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కొనియాడా రు.పూలే జయంతి వేడుకల్లో మాజీ ఎంపీ వి. హనుమంతరావు, మాజీ కార్పొరేటర్ పులి జగన్‌తో పాటు రాజకీయ పార్టీల నాయకులు, పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొని పూలే విగ్రహానికి నివాళుర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

పూలే సిద్ధాంతాలు ఆదర్శప్రాయం ..

తెలుగు యూనివర్సిటీ: సింగరేణి భవన్‌లో జ్యోతిరావ్‌రు పూలే జయంతిని పురస్కరించుకుని సింగరేణి సంస్థ చైర్మన్, ఎండీ ఎన్. బలరామ్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సాంఘీక సమానత్వ సాధనే ధ్యేయంగా కృషి చేసిన పూలే సిద్ధాంతాలు

నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్

ఆదర్శప్రాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ ఎస్.డి.ఎం. సుభానీ, డీజీఎం చౌటపల్లి ప్రభాకర్, ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆలోచింపజేసిన పూలే నాటకం..

తెలుగు యూనివర్సిటీ ప్రాంగణంలో బీసీ, ఎస్సీ, కార్వాన్ : పూలే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికోసం చేసిన కృషి మరువలేనిదని కార్వాన్ యాదవ సంఘం అధ్యక్షుడు బోడి అశోక్‌కుమార్ యాదవ్ అన్నారు. పూలే జయంతిని పురస్కరించుకొని శారదానగర్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి కార్వాన్ యాదవ సంఘం అధ్వర్యంలో నివాళులర్పించారు. కార్వాన్ యాదవ సంఘం ప్రధాన కార్యదర్శులు బోడి అన్నూ యాదవ్, జి. సందేష్ యాదవ్, వెంకటేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

కాచిగూడ : జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం పూలే విగ్రహానికి జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పులి జాల కృష్ణ, డాక్టర్ ప్రశాంత్ నిముఖర్, ప్రదీప్ గౌడ్, సత్య ప్రకాశ్‌సింగ్, అప్పలయ్య పాల్గొన్నారు.

పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న అశోక్‌కుమార్

తెలుగుయూనివర్సిటీ ప్రాంగణంలోని పూలే దంపతులకు నివాళులర్పించిన వర్సిటీ వీసీ ఆచార్య వెల్దండ నిత్యానందరావు, రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు తదితరులు

తెలంగాణ అంటే కేసీఆర్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

కాచిగూడ ఏప్రిల్ 11: తెలంగాణ రాష్ట్రం అంటే దేశ ప్రజలకు గుర్తుకొచ్చేది కేసీఆర్ పేరే నని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శుక్రవారం రాత్రి నింబోలిఅడ్డా ఏకే భవన్లో కాచిగూడ డివిజన్ బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత సమావేశం శుక్రవారం రాత్రి డివిజన్ అధ్యక్షుడు భీష్మ దేవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా ఈనెల 27న వరంగల్‌లో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు కాచిగూడ డివిజన్‌లోని ప్రతి బస్తీ, కాలనీ నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 14 నెలల పరిపాలనలోనే తెలంగాణ ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటుందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ డివిజన్ బిఆర్ఎస్ ఇంచార్జ్ డాక్టర్ శరీష యాదవ్, ఓం ప్రకాశ్ యాదవ్, నాగేందర్ బాబ్జి, బి.కృష్ణ గౌడ్, బబ్లు సింగ్, శేషు, మహేశ్ కుమార్, క్రాంతి, నర్సింహారెడ్డి, సరితతోపాటు కాచిగూడ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

పటేల్‌నగర్‌క్యాంపు కార్యాయంలో బీఆర్ఎస్ నాయకులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్

గోల్నాక, ఏప్రిల్ 11: బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని అంబర్ పేట డివిజన్ కార్పొరేటర్ విజయయ్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి మండలంలో నిర్వహిస్తున్న బీర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పటేల్ నగర్ క్యాంపు కార్యాలయంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ రజతోత్సవ వేడుకల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ పెట్టి 24 సంవత్సరాలు పూర్తయి 25వ సంవత్సరాల్లో అడుగుపెడుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న పార్టీ రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ పార్టీదే విజయమని తెలిపారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ నాయకత్వంలో అంబర్ పేట డివిజన్ నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రైతు మహోత్సవం ప్రారంభం

రైతు మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

అబిడ్స్ ఏప్రిల్ 11: అగ్రి, హార్టికల్చర్ సొసైటీ, ఎగ్జిబిషన్ సొసైటీ, ఎకనామిక్ కమిటీల ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేసిన రైతు మహోత్సవం – 2025 కార్యక్రమాన్ని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రారంభించారు. రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, కమిషన్ సభ్యులు కే వీఎన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, భూమి సునీల్, భవానీ రెడ్డి లతో కలిసి ప్రారంభించి ప్రసంగిస్తూ వ్యవసాయం అంటే కష్టాలతో కూడుకున్నదని అందరికీ తెలిసిందేనన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడానికి యంత్ర పరికరాలు అవసరమని సబ్సీడీపై యంత్ర పరికరాలు ఇవ్వడానికి రాష్ట్ర సర్కార్ సిద్ధంగా ఉందని తెలిపారు. నేను చదువుకునే రోజుల నుంచి వ్యవసాయం చేస్తూ వస్తున్నానని ప్రస్తుతం రాజకీయాల్లో వున్నా వ్యవసాయ అనుబంధ రంగాల్లో కూడా నాకు అనుభవం ఉందన్నారు. ఆయిల్ ఫామ్, మామిడి, వరి సాగుతో పాటు బర్లు, గొర్లు, ఆవులు, కోళ్లు కూడా నా వ్యవసాయ క్షేత్రంలో ఉన్నాయని వివరించారు. వారానికి రెండు రోజులైనా అక్కడికి వెళ్తేనే మనసు నిమ్మలంగా ఉంటదన్నారు. అకాల వర్షాలకు పంటలు దెబ్బతింటున్నాయని, పండిన పంట ఇంటికి వచ్చే వరకు రైతుకు టెన్షనే అన్నారు. విదేశాల నుండి పెద్దఎత్తున ఆయిల్ దిగుమతి చేసుకుంటున్నామని, ఐతే దాన్ని తగ్గించడానికి ఆయిల్ ఫామ్ సాగును రాష్ట్ర సర్కార్ ప్రోత్సహిస్తుందని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా యూట్యూబ్ లో చూసి రైతులు మెలకువలు నేర్చుకుంటున్నారన్నారు. ఈ రోజు నుంచి 14 తేదీవరకు కొనసాగనున్న రైతు మహోత్సవంలో ఒక్కొక్క థీమ్ తో ఒక్కొక్క స్టాల్ ఏర్పాటు చేసి రైతులకు కావాల్సిన పరికరాలు, ఉత్పత్తులు, సీడ్, ఫర్టిలైజర్ అన్ని స్టాల్స్ లో ఏర్పాటు చేశారని అన్నారు. అంతే కాకుండా వ్యవసాయ, ఉద్యానవ శాఖలతోపాటు సెరికల్చర్, ఆయిల్ ఫెడ్, అనుబంధ శాఖల స్టాల్స్ కూడా ఏర్పాటు చేశారు. అగ్రి హార్టికల్చర్ ప్రతినిధులు ఎగ్జిబిషన్ సొసైటీ ఎకనామిక్ కమిటీ కార్యదర్శి జీవీ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ ప్రొ.పోస్టుల భర్తీలో యూజీసీ గైడ్ లైన్స్ అమలు చేయాలి

ఉస్మానియా యూనివర్సిటీ : రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో చేపట్టబోయే ప్రొఫెసర్ల పోస్టుల భర్తీలో యూజీసీ–2018 గైడ్ లైన్స్ ను అమలు చేయాలని తెలంగాణ డాక్టరేట్స్ అసోసియేషన్(టీడీఏ) విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డికి వినతిపత్రం అంద జేశారు. అనంతరం అసోసియేషన్ ప్రతిని ధులు మాట్లాడుతూ.. అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి ప్రభుత్వం జారీ చేసిన జీవో 21కు సవరణలు చేయాలని కోరారు. పీహెచ్డీకి 10 మార్కులు కేటాయించడంపై అభ్యంతరం వ్యక్తం చేసిన ప్రతినిధులు, దానిని 30 మార్కులకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో ఖాళీ గా ఉన్న మూడు వేల అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని కోరారు. కేవలం అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీకి జారీ చేసిన 21 జీవోను సవరించి, ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులను కూడా భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. నియామక ప్రక్రియలో డెమో, ఇంటర్వ్యూలకు అధికంగా 30 మార్కులు కేటాయించడం నియామక అధికారుల వ్యక్తిగత విచక్షణకు ఎక్కువ అవకాశం ఇవ్వడంతో పాటు, పారదర్శకత ఉండదని అభిప్రాయపడ్డారు. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్) అర్హత లేదా పీహెచ్డీ వంటి కనీస అర్హతలను తప్పనిసరి చేయకపోవడం యూజీసీ నిబంధనలకు విరుద్ధమన్నారు. యూజీసీ నిబంధనలను విస్మరిస్తే అర్హులైన అభ్యర్థులు ఎంపిక కాకపోవచ్చని, రాష్ట్రంలోని ఉన్నత విద్యా ప్రమాణాలు దిగజారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

పీజీ డిప్లామా రివాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ పీజీ డిప్లామా కోర్సుల పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ డిప్లామా ఇన్ బయో ఇన్ఫర్మేటిక్స్, పీజీ డిప్లామా ఇన్ బిజినెస్ మేనేజ్మెంట్, పీజీ డిప్లామా ఇన్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్, పీజీ డిప్లామా ఇన్ మ్యాథమెటిక్స్ తదితర కోర్సుల పరీక్షల ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను దూరవిద్య కేంద్రం నుంచి పోస్టులో పొందుతారని చెప్పారు. ఈ రివాల్యుయేషన్ కు ఒక్కో పేపర్కు రూ.700 చొప్పున చెల్లించి ఈ నెల 17వ తేదీలోగా టీఎస్ ఆన్లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ. 300 అపరాధ రుసుముతో ఈ నెల 22వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. పరీక్ష జవాబు పత్రాల నకలు పొందగోరేందుకు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 17వ తేదీ వరకు తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్లో చూసుకోవచ్చని సూచించారు.

వేర్వేరు రైళ్లల్లో దొంగతనం

కాచిగూడ, ఏప్రిల్ 11: వేర్వేరు రైళ్లల్లో దొంగతనాలు జరిగాయి. కాచిగూడ రైల్వే ఇన్ స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూలు జిల్లా, నందికొట్కూర్ ప్రాంతానికి చెందిన తిరుపతి సునీల్(24)వాస్కోడిగామా రైల్లో కాచిగూడకు వస్తుండగా గుర్తుతెలియని దుండగులు బ్యాగును దొంగలించారు. అందులో పదివేల రూపాయల నగదు, ఖరీదైన ల్యాప్‌టాప్, ఆధార్, ఏటీఎం కార్డులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. శుక్రవారం కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్‌లో తిరుపతి సునీల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం కర్నూల్ రైల్వే పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసినట్లు రైల్వేస్ సీఐ తెలిపారు.

తిరుపతి.. నిజాముద్దీన్ రైల్లో ల్యాప్‌టాప్ మాయం

కాచిగూడ రైల్వే ఇన్ స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం.. నార్త్ ఢిల్లీ ప్రాంతానికి చెందిన తార్ఫిన్ కుమార్ కుమారుడు అజయ్ కుమార్ (30) ఏపీ సంపర్క్ క్రాంతి రైల్లో కాచిగూడకు వస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి అజయ్ కుమార్ ఖరీదైన ల్యాప్‌టాప్‌ను దొంగిలించాడు. శుక్రవారం బాధితుడు కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదుచేసుకొని తదుపరి విచారణ నిమిత్తం హజరత్ నిజాముద్దీన్ రైల్వే పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసినట్లు కాచిగూడ సీఐ తెలిపారు.

భక్తి, శ్రద్ధలతో అయ్యప్పస్వామి పుట్టిన రోజు వేడుకలు

అయ్యప్పస్వామి పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, ఏప్రిల్ 11: బాగ్‌అంబర్‌పేట, గురువాయూర్ శ్రీకృష్ణ మందిర్‌లో శుక్రవారం శ్రీహరిహరపుత్ర అయ్యప్పస్వామి మహాపడిపూజ భక్తి, శ్రద్ధలతో జరిగింది. శ్రీఅయ్యప్ప సేవా సంఘం వ్యవస్థాపకుడు శేఖర్‌రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజను నిర్వహించారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్ గౌడ్‌లతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఓంకార్, మధుమోహన్, నరసింహారావు, నాగేశ్వర్‌రెడ్డి, రోహిత్, నిఖిల్, చంద్రారెడ్డి, విష్ణు, డా.సురేశ్‌గౌడ్, డా.అజయ్‌కుమార్, ఎం. సతీశ్, వర్కాల కృష్ణ, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు. అలాగే నల్లకుంట డివిజన్‌లో బుగ్గప్ప, పరమేశ్‌గౌడ్ గురుస్వాముల ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి పడిపూజను నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం చేయగా, గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి పూజల్లో పాల్గొన్న గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య

సంపూర్ణ శతావధానం ఓ అపురూప ఘట్టం

● విశ్రాంత ఐపీఎస్ అధికారి డాక్టర్ కె.వి. రమణాచారి

తెలుగు యూనివర్సిటీ, ఏప్రిల్ 11. మూడు రోజుల పాటు నగరం వేదికగా నాంపల్లిలో గల తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో నేటి నుంచి జరగనున్న సంపూర్ణ శతావధానం ఓ అపురూప ఘట్టం, తెలుగు భాషా ప్రియులకు, సాహితీవేత్తలకు ముఖ్యంగా యువతకు గొప్ప సందేశాన్ని, భాష పట్ల ప్రేమను కలిగిస్తుందనడంలో అతిశయోక్తిలేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా దేశంలోని పలు ప్రాంతాల నుంచి ఈ కార్యక్రమానికి తరలివస్తున్న కవి పండితులు, పృచ్ఛకుల సందేహాలను, సమస్యలను పూరించగల దిట్ట శతావధాన పూర్ణచంద్ర డాక్టర్ మారేపల్లి వేంకటరమణ పట్వర్ధన్. 12నుంచి 14వరకు రోజంతా జరుగుతున్న సంపూర్ణ శతావధానం కార్యక్రమ వేదికలకు తెలుగు రాష్ట్రాలలో అవధానంలో దిట్టలుగా పేరు ప్రఖ్యాతలు సాధించిన వారిని స్మరించుకుంటూ ఆ వేదికలకు వారి పేర్లు పెట్టుకోవడం మనం వారికి ఇస్తున్న గౌరవం. కోలాచల మల్లినాథ, మాడభూషి వేంకటాచార్య, తిరుపతి వేంకటకవులు, కొప్పరపు సోదర కవులు, సిరిసి నహళ్ కృష్ణమాచార్య, గౌరీభట్ల రామకృష్ణ శాస్త్రి, ఆయాచితం నటేశ్వరశర్మ, అష్టకాల నరసింహారామశర్మ తెలుగు భాషా సాహిత్యాలకు, అవధాన ప్రక్రియ ప్రాచుర్యానికి ఎంతో కృషి చేసిన వారిని మళ్లీ ఈ సందర్భంగా గుర్తు చేసుకుని యువతకు తెలియజేయడం మంచి పరిణామమం. అవధాన విద్య చాలా గొప్పది. అవధాన విద్యలో తిరుపతి వేంకట కవులు ఆధ్యులుగా చెప్పవచ్చు. అనంతర కాలంలో చాలా మంది అవధాన విద్యలో గొప్ప వాళ్లు వచ్చారు. 1995 ప్రాంతంలో రవీంద్రభారతిలో బ్రహ్మశ్రీ మాడ్గుల నాగఫణిశర్మ ద్విశతావధానం చేయడం చూశాను. అనంతర కాలంలో మరో పది ఏళ్ల పాటు కొన్ని అవధాన కార్యక్రమాలను వీక్షించాం. మళ్లీ ఇప్పుడిప్పుడే అవధానం పట్ల యువత ఆసక్తిని చూపుతున్నారు. ఇది మంచి పరిణామం. డాక్టర్ మారేపల్లి వేంకటరమణ పట్వర్ధన్ నేతృత్వంలో ఒక యజ్ఞంలాగా సంపూర్ణ శతావధానం కార్యక్రమం శనివారం నుంచి సోమవారం వరకు జరగనుంది. ప్రపంచ తెలుగు మహాసభలను ఘనంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం అప్పటి సీసీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు నభూతో నభవిష్యత్ అన్న తరాహాలో ఘనంగా నిర్వహించి మాతృభాషకు పట్టం కడుతూ ఆ మహాసభలలో అవధానం కు ప్రత్యేక వేదిక తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసి ఎంతో మందికి అవధానం పట్ల ఆసక్తిని పెంపొందించారు. అటువంటి సందర్భం అనంతరం ఇప్పుడు తెలుగు విశ్వవిద్యాలయం, ప్రజ–పద్యం, అవధాన విద్యావికాస పరిషత్ ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి సంపూర్ణ శతావధానం నిర్వహించడం నిజంగా తెలుగు వారి అదృష్టంగా భావించవచ్చు. తెలుగు ప్రజలకే సొంతమైన అపురూప వినోద, విజ్ఞాన సమ్మేళనంగా అవధానం అని చెప్పవచ్చు. ఒక పండుగలా జరుగుతున్న సంపూర్ణ శతావధానం కార్యక్రమానికి వీలు చేసుకుని భాషా ప్రియులు హాజరై విజయవంతం చేస్తే మరికొన్ని సార్లు అవధాన ప్రక్రియ కార్యక్రమాలు జరుపుకోవడానికి నిర్వహాకులకు మరింత ఉత్సాహాన్ని కలిగించినవారమవుతాం. పాఠశాలల విద్యార్థులను మూడు రోజుల పాటు జరగనున్న కార్యక్రమంలో భాగస్వామ్యం చేసేల ఉపాధ్యాయులు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

లంగర్‌హౌస్‌లో ఫోన్ల దొంగ అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

మెహిదీపట్నం, ఏప్రిల్ 11 : బస్సు ఎక్కడం, ఫోన్లు కొట్టేయడం, బస్సు దిగిపోవడం అతని స్టైల్. ఇలా సుమారు వందకు పైగా ఫోన్లను దొంగిలించిన ఓ దొంగను లంగర్ హౌస్ శుక్రవారం అరెస్ట్ చేసి వంద ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సామావేశంలో గోల్కొండ ఎసీపీ సయ్యద్ ఫయాజ్, ఇన్స్పెక్టర్ రఘుకుమార్, సైదులుతో కలిసి వివరాలను వెల్లడించారు. సిద్దిపేట మిరుదొడ్డికి చెందిన అశోక్ (30) రద్దీ ఉన్న ప్రాంతాలను ఎంచుకొని ఫోన్లను దొంగిలిస్తూ తప్పించుకు తిరుగుతున్నాడు. లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో రంగం లోకి దిగిన క్రైమ్ సిబ్బంది శుక్రవారం లంగర్ హౌస్ బస్ స్టాప్ లో పట్టుకున్నారు. పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లి విచారించగా తాను చేసిన దొంగతనాల గురించి చెప్పాడు. అతడి వద్ద నుంచి 100 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని రిమాండుకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

గంజాయి అమ్మకాలు.. ముగ్గురి అరెస్ట్

చార్మినార్, ఏప్రిల్ 11: గంజాయి అమ్మకాలు చేపడుతున్న ఓ రౌడీ షీటర్ ను అదుపులోకి తీసుకున్నామని టాస్క్ ఫోర్స్ అదనపు డీసీపీ అందే శ్రీనివాస రావు వెల్లడించారు. డీసీపీ తెలిపిన వివరాలు ప్రకారం .. మహమ్మద్ ఇమ్రాన్ (29) టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్‌గ కొనసాగు